క్లుప్తంగా

ఆదివాసీలపై దాడులను నిలిపివేయాలి

భానుపురి : ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లాలో ఆదివాసీలపై జరుగుతున్న దాడులను నిలిపివేయాలని సీపీఐ ఎంఎల్ రామచంద్రన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎల్లుట్ల ఉపేందర్ అన్నారు. శనివారం చంద్ర పుల్లారెడ్డి 40వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఎల్లుట్ల మల్లేష్ అధ్యక్షతన నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భూమి, భుక్తి, విముక్తి కోసం, గోదావరి లోయ పోరాటంలో ఎందరో అమరత్వం చెందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీయూ ఎస్ఐ ఆర్ఎం ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి చామకూరి నరసయ్య, కార్మిక సంఘం నాయకులు పాముల మల్లేష్, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘ నాయకులు శ్రీకాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయరాములు

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు శనివారం కలెక్టర్ నంద్‌లాల్ పవార్‌ను కలెక్టరేట్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో టీయూఎఫ్ఐడీసీ నిధులతో సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులకు ఆమోదం కోసం కలెక్టర్‌ను కలిసినట్లు తెలిపారు.

సేవాదళ్ మండల ప్రధాన కార్యదర్శిగా వినోద్‌నాయక్

నూతనకల్ : సేవాదళ్ మండల ప్రధాన కార్యదర్శిగా సోమ్లాతండా గ్రామానికి చెందిన గుగులోతు వినోద్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి శనివారం ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే సామేల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, సేవాదళ్ మండల అధ్యక్షుడు నెల్లుట్ల మహేష్, మూడ్ మోహన్‌నాయక్, మట్టిపల్లి లింగేష్‌యాదవ్, ఎండీ ఫజురుల్లా, బండపల్లి మహేష్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష బిల్వార్చన

తుంగతుర్తి : కార్తీకమాసం మాస శివరాత్రిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శివాలయంలో శనివారం లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు ఎర్ర హరికిషన్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం కార్తీక బహుళ చతుర్దశి రోజున లక్ష బిల్వార్చన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లక్ష బిల్వార్చన చేసిన భక్తులకు కోరిన కోరికలు నెరవేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహారుద్రాభిషేకం

చివ్వెంల : ఉండ్రుగొండ గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం ప్రాంగణంలో ఉన్న శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో శనివారం కార్తీక మహాశివరాత్రి సందర్భంగా మహా రుద్రాభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు బ్రహ్మశ్రీ మంత్రమూర్తి మనోహర శర్మ, నవీన్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ చకిలం క్రిష్ణకుమార్, బందకవి క్రిష్ణమోహన్, మధుసూదనచారి తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

చివ్వెంల : రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ఎంపీడీఓ సీహెచ్ సంతోష్ కుమార్ అన్నారు. శనివారం వట్టి ఖమ్మంపహాడ్‌లో ఐకేపీ సెంటర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీసీ వెంకన్న, వీబీకే పి.మల్లేశ్వరి, సంఘ బంధం అధ్యక్షురాలు బయ్య పద్మ, రైతులు పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం



తిరుమలగిరి : రైతులతో సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్



పెన్‌పహాడ్‌లోని రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు, రైతులు



నూతనకల్‌లో..

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని తిరుమలగిరి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ అన్నారు. శనివారం రైతు పండుగ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సంఘం కార్యాలయంలో రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. త్వరలోనే రైతు భరోసా కింద ఎకరాకు రూ.7500 చెల్లిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, కిష్టునాయక్, సీఈఓ భీమ్‌రెడ్డి విజయ్‌కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : రైతుల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో నిర్వహించిన రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, ఏఈఓలు సంధ్య, శ్రావణి, మురళి, రాకేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : రైతును రాజుగా చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయం ఎదుట ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహించిన రైతు పండుగలో పాల్గొని మాట్లాడారు. దేశ చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. తుంగతుర్తి సొసైటీ కింద 830 మంది రైతులకు గాను రూ.5కోట్ల 30 లక్షలకు పైగా రుణమాఫీ జరిగిందని, కొత్తగా రైతులకు రూ. ఒక కోటి 80 లక్షల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ వందనపు వెంకటేశ్వర్లు, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్ పాల్గొన్నారు.

నూతనకల్ : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని తాళ్లసింగారం రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించిన రైతు సంబురాల్లో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ క్యాక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మురళీబాబు, ఏఈఓ జానయ్య, బద్దం ప్రశాంత్‌రెడ్డి, పసుల అశోక్ యాదవ్, గుగులోతు కృష్ణ, కోటిరెడ్డి, లావుడ్యా నర్సింహ, బండపల్లి సాగర్, శ్రీకాంత్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జ

మద్దిరాల : మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శనివారం రైతు పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిసా రూహి, ఏఈఓలు అనూష, అయుషా, మనోహర్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ము వెంకన్న, రైతులు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చామకూరి శ్రీనివాస్, మల్లేష్, నారాయణ, యాకయ్య, లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని రామన్నగూడెం రైతు వేదికలో శనివారం రైతు పండుగ కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు సీఎం ప్రసంగాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.గణేష్, ఏఈఓలు శోభారాణి, సత్యం, రైతులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, లింగమల్లు, నర్సయ్య పాల్గొన్నారు.



మద్దిరాల : రైతు వేదికలో సీఎం కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న రైతులు, అధికారులు



అర్వపల్లి : రామన్నగూడెంలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు, అధికారులు



తుంగతుర్తిలో ప్రజాపాలన విజయోత్సవాల్లో పాల్గొన్న రైతులు, నాయకులు

ఏడాదిలోనే అనేక పథకాలు అమలు

- ఎమ్మెల్యే మందుల సామేల్



గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సామేల్

మద్దిరాల : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని మామిండ్లమడవ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రూ.20లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో మంజూరైనా నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఏకకాలంలో రైతులకు పంట రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, పచ్చిపాల వెంకన్న, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లు ఉమామహేశ్వరి, గ్రామశాఖ అధ్యక్షుడు వాసంపెల్లి వెంకట్‌రెడ్డి, అంగోత్ భిక్షం, సరేందర్‌రెడ్డి, వెంకటమల్లు, కాశీం, పాషా, రవి, రంజాన్‌సాబ్, చామకూరి శ్రీనివాస్, తాళ్లపెల్లి సురేష్, అంజయ్య, అశోక్‌రెడ్డి, రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ పాలకవర్గం

తుంగతుర్తి మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు శనివారం మామిండ్లమడవ గ్రామంలో ఎమ్మెల్యే మందుల సామేల్ కలిసి సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొమ్ము వెంకన్న, బానోతు శ్రీను, పాక అమృతమల్లు, జటంగి లింగయ్య, కారింగుల యాకసాయిలు, నాగమల్లు, నసీమున్నిసా బేగం, సగ్గం నర్సయ్య, వాసం వెంకన్న, భూక్యా మధు, మద్దిరాల, తుంగతుర్తి, తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు యాదవ్, దొంగరి గోవర్ధన్, నరేష్, పచ్చిపాల వెంకన్న, తాళ్లపెల్లి సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం



సూర్యాపేట టౌన్ : పాఠశాలలు బంద్ చేయిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

సూర్యాపేటటౌన్ : ప్రభుత్వ గురుకులాలు, హాస్టళ్లలో ఫుడ్‌పాయిజన్ ఘటనలను నిరసిస్తూ పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా శనివారం చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ పాఠశాలలను శనివారం విద్యార్థి సంఘాల నాయకులు బంద్ చేయించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్, పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ పాల్గొన్నారు.

చివ్వెంల : మండల పరిధిలోని గ్రామాల్లో శనివారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్ మాట్లాడారు. పాఠశాలల్లో సురక్షితమైన ఆహారం, నీటిని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం నాగరాజు, కొమ్ము నాగయ్య, ఎ.అభిరామ్, జి.శ్రావణ్, కరుణాకర్, నవీన్ పాల్గొన్నారు.

నూతనకల్ : పాఠశాలల్లో, వసతి గృహాల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని నిరసిస్తూ శనివారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో ఉప్పుల మణికుమార్, నిఖిల్, విష్ణు, దేసోజు సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీఆర్ఎస్ కార్మిక విభాగం మండల అధ్యక్షుడు రణపంగ సైదులు, బీఎస్పీ నాయకుడు రణపంగ శ్రావణ్‌పూలే, బీఎస్ఎఫ్ నాయకుడు రణపంగ రాజేష్ అన్నారు. శనివా రం లింగాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను బంద్ చేయించారు.

విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు



కేతేపల్లి : ఉద్యోగ విరమణ పొందిన లింగయ్య దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



తిరుమలగిరిలో సోమయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, తదితరులు

కేతేపల్లి : విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేసే ఉద్యోగులకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని కేతేపల్లి మాజీ ఎంపీపీ బడుగుల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. కేతేపల్లి మండలంలోని భీమారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన గునగంటి శ్రీనివాస్‌కు శనివారం పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని తెలిపారు. ఒక వ్యక్తి ఉన్నత స్థానంలో ఉన్నాడంటే దానికి ఉపాధ్యాయుడే కారణమని అన్నారు. లింగయ్య గత తొమ్మిదేళ్లుగా భీమారం పాఠశాలలో అనేక మంది విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి గొప్పవారిగా తీర్చిదిద్దారని కొనియాడారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన శ్రీనివాస్ దంపతులను ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. పాఠశాల హెచ్ఎం కె.భిక్షమయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్ఎం శైలజ, కుంభం ప్రభాకర్, పాలిటెక్నిక్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ తొట్ల లక్ష్మయ్య జగదాంబ, అగ్రికల్చర్ అధికారి బెల్లంకొండ శ్రీధర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : అనంతారం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు చల్లగుండ్ల సోమయ్య ఉద్యోగ విరమణ పొందారు. దీంతో శనివారం ఆ పాఠశాలలో సోమయ్యకు సన్మాన ఏర్పాటు చేశారు. సోమయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల విద్యాధికారి శాంతయ్య, హెచ్ఎం వెంకటయ్య, వెంకటరమణ, డి శ్రీనివాస్, ఎంఎస్ మోడల్ స్కూల్ అనంతారం డాక్టర్ పి.సంజీవ్ కుమార్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.సోమయ్య, టీఎస్ యూటీఎఫ్ మండల్ శాఖ అధ్యక్షుడు సీహెచ్ రవీందర్, కోశాధికారి రహీం, తాటిపాముల గ్రామ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం సత్తయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వజ్ర రేణుక, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో కార్తీక వనభోజనాలు



కుర్చీల ఆట ఆడుతున్న మహిళా ఉద్యోగులు

భానుపురి : సూర్యాపేట ఆర్టీసీ డిపోలో శనివారం కార్తీక వన భోజనాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సిబ్బంది కుటుంబ సమేతంగా హాజరై ఆడిపాడారు. అనంతరం డిపో మేనేజర్ సురేందర్ మాట్లాడారు. పని ఒత్తిడిలో ఉండే ఆర్టీసీ సిబ్బందికి ఒకరోజు కుటుంబ సమేతంగా డిపో ఆవరణలో వన భోజనాలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ నల్లగొండ డిప్యూటీ ఆర్ఎం శివశంకర్, డిపో మేనేజర్ సురేందర్, అసిస్టెంట్ మేనేజర్ సైదులు, గ్యారేజ్ ఇన్‌చార్జ్ వీరాచారి పాల్గొన్నారు.

'నిరుద్యోగ యువకులను నిర్లక్ష్యం చేసిన కేసీఆర్'

భానుపురి : రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో నిరుద్యోగ యువకులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్ గౌడ్ ఆరోపించారు. డిసెంబర్ 3న తెలంగాణ మలిదశ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని పురస్కరించుకొని శనివారం హైదరాబాద్‌లో నిర్వహించే తెలంగాణ యూత్ డే సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను స్థాపించి ఉపాధి కల్పన అవకాశాలు మెరుగుపరచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం యాకోబు రెడ్డి, విద్యార్థి జనసమితి జిల్లా నాయకులు నక్క సాయికుమార్ గౌడ్, మహేష్, మస్వీర్, శ్రీకాంత్, తరుణ్, రాకేష్, కార్తీక్, నవీన్, లోకేష్, మధు, సంతోష్ పాల్గొన్నారు.

ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు



సూర్యాపేట : ఎయిడ్స్ వ్యాధిపై చిత్ర ప్రదర్శనలో విజేతకు బహుమతి అందిస్తున్న వైద్య సిబ్బంది



పెన్‌పహాడ్ : అనాజీపురంలో ర్యాలీ..

సూర్యాపేట : ఎయిడ్స్‌పై నియంత్రణతో పాటు అప్రమత్తత అవసరమని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి నియంత్రణ అధికారి నక్క లక్ష్మి అన్నారు. శనివారం చందన నర్సింగ్ కళాశాలలో ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎయిడ్స్ రహిత సమాజం కోసం నర్సింగ్ విద్యార్థులుగా పాటించాల్సిన విషయాలను వివరించారు. ఈ సందర్భంగా బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినులు ఎయిడ్స్‌పై ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శన సందర్శకులను ఆకర్షించింది. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్యామల, విద్యాసంస్థల డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, పరిపాలన అధికారి గుండా రమేష్, వైస్ ప్రిన్సిపాల్ పావని పాల్గొన్నారు.

ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

పెన్‌పహాడ్ : ఎయిడ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రిన్సిపల్ కోడి లింగయ్య అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శనివారం మండల పరిధిలోని అనాజీపురం ఆదర్శ పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థులతో ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని వివిధ కూడళ్లలో విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు క్రాంతికుమార్, ఎన్‌సీసీ ఏఎన్ఓ జి. రాజయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఐఏఎల్ మహాసభలకు తరలిన న్యాయవాదులు

చివ్వెంల : వరంగల్ పట్టణంలో శని, ఆదివారాల్లో నిర్వహించే ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) మహాసభలకు సూర్యాపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఐఏఎల్ జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తోగటి మురళి, న్యాయవాదులు వీవీరావు, నాతి సవీందర్ కుమార్, గుడిపురి వెంకటేశ్వర్‌రావు, పిట్టల వెంకటేశ్వర్లు, యరగాని వెంకటేశ్వర్లు, దోరపల్లి రమేష్, కంచర్ల సతీష్ కుమార్, నారాయణ, మీసాల శ్రీనివాస్, పత్తిపాక రాధాక్రిష్ణ, అనంతుల సందీప్ గౌడ్, కట్ట సుధాకర్, పెండెం వాణి, కె.సరిత ఉన్నారు.

రెగ్యులరైజ్ చేయాలి

మద్దిరాల : సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల ఎదుట శనివారం భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తాము ప్రభుత్వ ఉద్యోగులకు దీటుగా పనిచేస్తున్నామని అన్నారు. చాలీచాలని జీతాలతో చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం నాగారం మండల అధ్యక్షుడిగా వీరస్వామి

నాగారం : మండల వడ్డెర సంఘం అధ్యక్షుడిగా ఓర్సు వీరాస్వామిని, వడ్డెర సంఘం యూత్ అధ్యక్షుడిగా ఓర్సు పవన్‌ను సంఘం జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలకృష్ణ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా కమిటీ సభ్యులు గొలుసుల మహేష్, కోడిదల మహేష్, తిరుమలగిరి మండల అధ్యక్షుడు కోడిదల రాజు, జిల్లా యూత్ అధ్యక్షుడు నవీన్, సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జ్ శివరాత్రి గోపి, మల్లయ్య, గురువయ్య, చంద్రయ్య, వెంకన్న, భాస్కర్, మహేష్, గణేష్, ఈద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

దళారుల చేతిలో మోసపోతున్న పత్తి రైతు



మాట్లాడుతున్న డేవిడ్‌కుమార్

ఆత్మకూర్(ఎస్) : గ్రామాలను కేంద్రంగా చేసుకొని పత్తి దళారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డేవిడ్‌కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని రామోజీ తండాలో నిర్వహించిన ప్రజా సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా రైతులకు వనగూరింది ఏమీ లేదని అన్నారు. మండలంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి దళారుల బారి నుంచి పత్తి రైతులను కాపాడాలని కోరారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా తయారయ్యాయని, ఏ గ్రామానికి వెళ్లినా మందు ఏరులై పారుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం గ్రామాల్లో బెల్ట్ షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, జిల్లా నాయకులు దశరథ, ఎస్‌కే మైబెల్లి, దేగల వెంకటకృష్ణ, అరుణోదయ జిల్లా నాయకులు బొల్లె వెంకన్న, సామా నర్సిరెడ్డి, బండి రవి, బద్రు, వెంకన్న, లింగ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలని వినతి



ఆత్మకూర్ (ఎస్) : వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆత్మకూర్(ఎస్) : కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు మాస్‌రెడ్డి నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజలకు అనేక రకాల వాగ్దానాలు చేసిందని అన్నారు. వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.1000 ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, వల్లపు వెంకన్న, నరసన్న, పిడమర్తి మైసన్న, అరుణ పాల్గొన్నారు.

ఏడాదికి రూ.12000 అందించాలి

నూతనకల్ : వ్యవసాయ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏడాదికి రూ.12000 పథకం హామీని వెంటనే అమలుచేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పేర్ల నాగయ్య కోరారు. శనివారం తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు గొడ్డలి నర్సయ్య, రాంరెడ్డి, దామోదర్‌నాయక్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామ ఎస్సీకాలనీలో శనివారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సీహెచ్.బాలకృష్ణ మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా అంతా కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ పాటి వెంకట్‌రెడ్డి, అర్వపల్లి వసతి గృహ సంక్షేమ అధికారి కాటూరి రామానుజాచార్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ పంది చంద్రు, కాలనీవాసులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డికి సన్మానం

అర్వపల్లి : తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన తీగల గిరిధర్‌రెడ్డిని శనివారం పలువురు నాయకులు నూతనకల్ మండల కేంద్రంలో కలిసి ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో జాజిరెడ్డిగూడెం ఉమ్మడి మండల పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు నిద్ర సంపత్‌నాయుడు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

మద్దిరాల : తుంగతుర్తి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన తీగల గిరిధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్నను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలుమల్ల యాదవ్ శనివారం మండల కేంద్రంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, దొంగరి గోవర్ధన్, చామకూరి శ్రీనివాస్, ఎల్లు అశోక్‌రెడ్డి, వల్లపు రమేష్, కుందూరు చంద్రశేఖర్‌రెడ్డి, వీరన్న, గజ్జి యాకయ్య, పశుల అశోక్‌యాదవ్, జక్కి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాల్లో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

- వ్యవసాయ క్షేత్రాల్లో చేతికందే ఎత్తులో వేలాడుతున్న వైనం
- భయాందోళనకు గురవుతున్న రైతులు
- విద్యుత్‌లైన్లను సరిచేయాలని అధికారులకు వేడుకోలు



అనంతారంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు



నూర్జహాన్‌పేట సమీపంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు

పెన్‌పహాడ్ : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ తీగలు చేతికి అందే ఎత్తులో ప్రమాదకరంగా ఉన్నాయి. వ్యవసాయ భూముల్లో విద్యుత్ లైన్‌లు ఏర్పాటు చేసి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు వాటికి ఎలాంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో తీగలు కిందకు వేలాడుతున్నాయి. గాలి దుమారాలు వచ్చిన సమయంలో వేలాడుతున్న తీగలు ఒకదానికి ఒకటి తగిలి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా తెగిపడుతున్నాయి. వ్యవసాయ క్షేత్రాల్లో పనులు నిర్వహిస్తున్నప్పుడు యంత్రాలకు, ట్రాక్టర్లకు విద్యుత్ తీగలు తగులుతున్నాయని రైతులు చెబుతున్నారు. విద్యుత్ లైన్లకు మరమ్మతులు చేయాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉండడంతో తీగలు కిందికి వేలాడుతున్నాయి. ప్రధానంగా మండలంలోని అనంతారం, చీదెళ్ల, అన్నారం, పొట్లపహాడ్, దోసపహాడ్, గాజులమల్కాపురం, నూర్జహాన్‌పేట గ్రామాల్లోని వ్యవసాయ పొలాల్లో విద్యుత్ లైన్‌లు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. దోసపహాడ్ గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో 11కేవీ విద్యుత్ స్తంభం విరిగి రోజులు గడుస్తున్నా మరమ్మతులు చేయడంలేదని రైతులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని పలువురు కోరుతున్నారు.

చెయ్యి ఎత్తితే ప్రమాదమే

మా వ్యవసాయ పొలంలో విద్యుత్ తీగలు చెయ్యి ఎత్తితే తగిలే ఎత్తులో ఉన్నాయి. పొలాల్లో ప్రాణ భయంతో పనులు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. వేలాడుతున్న తీగలను సరిచేయాలని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదు.

– మేకల జెన్నయ్య, రైతు, అనంతారం

సమాచారం అందించాలి

ఆయా గ్రామాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగల సమాచారాన్ని సంబంధిత రైతులు ఆయా గ్రామాల్లోని విద్యుత్ లైన్‌మెన్‌లకు లిఖితపూర్వకంగా తెలియజేయాలి. వ్యవసాయ భూముల్లో కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసేందుకు వెంటనే చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాస్, విద్యుత్ ఏఈ